క్లుప్తంగా

వీఎన్‌పల్లె ఎంపీడీఓగా చంద్రశేఖర్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : మండల అభివృద్ధి అధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఇక్కడే విధులు నిర్వహిస్తూ బదిలీపై కలసపాడు మండలానికి వెళ్లారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న చంద్రమౌలీశ్వర్ ఏఓగా బాధ్యతలు నిర్వహించనున్నారు. సర్పంచులు, అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

వల్లూరు ఎస్‌ఐగా పెద్దఓబన్న

వల్లూరు : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా బీ పెద్దఓబన్న శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తొండూరు ఎస్‌ఐగా ఉన్న పెద్దఓబన్నను వల్లూరుకు బదిలీ చేశారు. ఏడు నెలల క్రితం ఇక్కడ ఎస్‌ఐగా పనిచేస్తున్న కత్తి వెంకటరమణను బదిలీ చేయగా అప్పటి నుండి ఇక్కడ రెగ్యులర్ ఎస్‌ఐగా ఎవరినీ నియమించలేదు. ఇప్పటి వరకు కమలాపురం ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డి వల్లూరు ఇన్‌చార్జి ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తూ వచ్చారు.

కమలాపురం ఎస్‌ఐగా విద్యాసాగర్

కమలాపురం : స్థానిక ఎస్‌ఐగా ఎ.విద్యాసాగర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొండాపురం ఎస్‌ఐగా పని చేస్తున్న ఆయన బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ప్రతాప్‌రెడ్డి కొండాపురం పీఎస్‌కు బదిలీ అయ్యారు. ఎస్‌ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ ఇసుక, మట్టి తరలించడం, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతుంటే 91211 00532కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

చెన్నూరు సీఐగా కృష్ణారెడ్డి

వల్లూరు (చెన్నూరు) : మండలంలోని అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సీఐగా కష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టారు. మండలంలో పేకాట, గంజాయి, క్రికెట్ బెట్టింగ్, ఇసుక దందా, మట్కా, అక్రమ రేషన్ బియ్యం తదితర అక్రమ కార్యక్రమాలు చేస్తున్నవారిపై సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా నాగరాజు

ఎర్రగుంట్ల : వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా రామిరెడ్డిపల్లి నాగరాజును నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నాగరాజు బీజేపీ పార్టీకి సేవలు అందించారు. గుంతకల్ రైల్వే డివిజన్ బోర్డు మెంబర్‌గా కూడా పనిచేశారు. ఎస్సీ వర్గానికి కేటాయించడంతో రామిరెడ్డిపల్లి నాగరాజును ఎంపిక చేశారు.

ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్ తనిఖీ



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఐఆర్‌పీఎఫ్‌ఎస్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ టీ మురళీకృష్ణ

ఎర్రగుంట్ల : స్థానికంగా ఉన్న ఆర్‌పీఎఫ్ పోలీస్ స్టేషన్‌ను ఐఆర్‌పీఎఫ్‌ఎస్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ టీ మురళీకృష్ణ శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఆయనతోపాటు రేణిగుంట డివిజనల్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ కే రాజగోపాల్‌రెడ్డి పాల్గొని పరిశీలించారు. కార్యక్రమంలో రైల్వే ఆర్‌పీఎఫ్ సీఐలు శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, ఎన్.వేంకటేశ్వర్లు, ఎస్‌ఐ నాగర్జునరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వేపై అవగాహన ర్యాలీ

పులివెందుల రూరల్ : మండలంలోని అచ్చిపల్లిలో భూ రీసర్వేపై గ్రామసభ ద్వారా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తహసీల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అచ్చివెల్లి గ్రామ పరిధిలోని భూ సర్వే కింద 3600 ఎకరాలు ఉందని, రోజుకు 50 ఎకరాలు సర్వే చేస్తున్నామన్నారు. రెండు బృందాలుగా ఏర్పడి సర్వే చేస్తున్నామని, దీనికి సంబంధించి డాక్యుమెంట్లు తీసుకొని వస్తే రీసర్వే చేయిస్తామన్నారు. తప్పనిసరిగా నోటీసులు తీసుకున్న ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ షేక్షావలి, సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు బాబూ జగజ్జీవన్‌రాం జయంతి

పులివెందుల : పట్టణంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో శనివారం బాబూ జగజ్జీవన్‌రాం జయంతి సందర్భంగా నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నేతలు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డిలు పాల్గొంటారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ నిలిపివేత

పులివెందుల రూరల్ : పట్టణంలోని మెయిన్ రోడ్డు, అంబకపల్లె రోడ్డు, బైపాస్ రోడ్డు, మైత్రి లేఅవుట్, ఎస్‌బీఐ కాలనీ, కడప రోడ్డులలో శనివారం సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని విద్యుత్ ఏఈ జగదీశ్వరరెడ్డి తెలిపారు. పట్టణంలోని 33/11కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మెయింటెన్స్ కారణంగా అంతరాయం ఉంటుందన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లాలోని పలు మండల పార్టీ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

చక్రాయపేట మండల పార్టీ కమిటీ

ఉపాధ్యక్షులుగా పి.సభాపతి నాయుడు, బి.రాంబాబు, ప్రధాన కార్యదర్శులుగా బి.తులసీరాం, ఎల్.సూర్యనారాయణరెడ్డి, కె.కృష్ణారెడ్డి, ఐ.శ్రీనివాసులు, కార్యదర్శులుగా కె.ఉత్తమారెడ్డి, డి.మల్లయ్య, పి.ప్రతాప్, బి.గోపాల్‌రెడ్డి, ఎన్.జయరాం, సభ్యులుగా ఎ.జనార్ధన్‌రెడ్డి, సి.రాజేష్, ఎస్.మన్సూర్, ఎం.రమణారెడ్డి, రెడ్డిబాషా, ఎన్.సాల్మన్‌రాజు, బి.రామాంజులు, కె.ఆంజనేయులు, పి.నరసిహులు, చంద్రఓబుల్‌రెడ్డి, ఎం.రామసుబ్బయ్య, బి.పద్మయోజనరెడ్డి, ఎం.అశోక్‌కుమార్‌రెడ్డి, ఎస్.రియాజ్, గౌసులాజం, వెంకటసుబ్బారెడ్డి, ఎ.ప్రభాకర్‌రెడ్డి, టి.నాగరాజు, యు.రోహిత్, ఎ.రామగంగిరెడ్డి, డి.రమణారెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, ఎం.వెంకటసుబ్బయ్య, ఎన్.హనుమంతు, వై.సుబ్బరాయుడు, కె.శంకర్‌రెడ్డి, బి.తిరుపతయ్య, గోవిందనాయక్, పి.వెంకటరమణ, ఎ.గుణశేఖర్, బి.సుధాకర్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు, పి.మల్లికార్జున, ఎ.నాగార్జునరెడ్డి, డి.గంగయ్య, కె.రామచంద్ర, బి.చెన్నకృష్ణారెడ్డి, బి.రెడ్డెప్పరెడ్డిలను నియమించారు.

లింగాల ..

ఉపాధ్యక్షులుగా ఎ.రమేష్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా విశ్వరూప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, కల్యాణ్, కార్యదర్శులుగా కె.నాగకృష్ణారెడ్డి, హేమాపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, అమర్‌నాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సభ్యులుగా నారాయణ, శివస్వరూప్‌రెడ్డి, సునీల్‌కుమార్, రామ్మోహన్‌రెడ్డి, రవీంద్ర, కాటేశ్వరయ్య, విఘ్నేశ్వర్‌రెడ్డి, శ్రీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వెంగం నాయుడు, వెంకటపతి నాయుడు, గురునాథ్‌నాయుడు, శ్రీనివాసులు, భూషణ్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి, రమణారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాబా హుసేన్, గంగాధర్‌రెడ్డి, మునీంద్ర, విజయ్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, కె.చంద్రమోహన్‌రెడ్డి, ఎస్.గోపాల్, జయరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రమణ, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డిలను నియమించారు.

పులివెందుల మున్సిపల్ పార్టీ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్.హఫీజుల్లా, పి.కిశోర్, ప్రధాన కార్యదర్శులుగా మున్నాషేక్, ఎస్.నరేష్, రాజేష్‌నాయుడు, కె.శశికళ, కార్యదర్శులుగా ఎస్.మహమ్మద్ రఫీ, జి.విజయభాస్కర్‌రెడ్డి వి.కిశోర్, పి.తితాస్, ఎస్.మహబూబ్‌బాషా, సభ్యులుగా పి.ఫక్రుద్దీన్, కె.మల్లికార్జునరెడ్డి, పి.అజయ్, సి.గంగయ్య, టి.వెంకట రమణ, బి.సోమశేఖర్, కె.బాషా, ఎస్.రామకృష్ణారెడ్డి, ఎస్.కమాల్‌బాషా, ఎం.రాజశేఖర్, ఎస్.చాంద్‌బాషా, వి.రంగారెడ్డి, టి.శ్రీరంజన్‌రెడ్డి, ఎం.రఫీ, గౌరీ ప్రవీణ, సి.పద్మనాభరాజు, పళనీకుమార్, గండి హరి, కె.దాసు, ఎం.ప్రతాప్ రెడ్డి, ఎం.అంకరాజు, జె.మహబూబ్‌బాషా, ఆర్.వీర రమేష్, జె.చందువర్ధన్‌రెడ్డి, కె.మోహిద్దీన్, పీవీ రవికుమార్, ఎస్.బాషా, వై.నారాయణరెడ్డి, జి.కొండయ్య, షేక్ మహబూబ్‌బాషా, టి.శ్రీధర్ రెడ్డి, కుళ్లాయమ్మ, కె.నవీన్, గంగాధర్ ఆచారి, సి.జగదీష్, కె.ప్రదీప్‌కుమార్, బి.ప్రశాంత్, దశరథ రామిరెడ్డిలను నియమించారు.

సింహాద్రిపురం..

ఉపాధ్యక్షులుగా కె.భాస్కర్‌రెడ్డి, సి.కిశోర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కరుణాకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, రుషికేశవరెడ్డి, బాబురెడ్డి, కార్యదర్శులుగా ద్వారకనాథరెడ్డి, బాబురెడ్డి, శివారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సభ్యులుగా మనోహర్‌రెడ్డి, శాలివాహనరెడ్డి, సుధీర్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ప్రసాద్ యాదవ్, రవిరెడ్డి, జగన్‌రెడ్డి, భార్గవరెడ్డి, రామకోటిరెడ్డి, బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, జయచంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, సయ్యద్, చంద్రహాసరెడ్డి, దేవాష్, ఆరీఫ్, ఫయాజ్, బాల అంకన్న, షిలార్, నరసారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సాంబశివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, చైతన్యరెడ్డి, శ్యాంరెడ్డి, వినోద్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డిలను నియమించారు.

తొండూరు..

ఉపాధ్యక్షులుగా బి.రజనీకాంత్‌రెడ్డి, బి.ముకుందారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎం.గురుమోహన్‌రెడ్డి, వై.చిన్న ఎరికల్‌రెడ్డి, పి.శివశంకర్, జి.నాగేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులుగా కె.నరసింహారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బి.విష్ణువర్ధన్‌రెడ్డి, టి.రామాంజులరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సభ్యులుగా టి.రామసుబ్బారెడ్డి, బి.రామనాథరెడ్డి, కె.రాజశేఖర్‌రెడ్డి, బి.సుబ్బారెడ్డి, ఎస్.శంకర్, ఎం.గోపాల్, కె.రమణారెడ్డి, పి.భాస్కర్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసులు, ఎం.రమణారెడ్డి, బి.మునెయ్య, కృష్ణారెడ్డి, పి.రాఘవరెడ్డి, ఎస్.జయరామిరెడ్డి, కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.శంకర్ నారాయణరెడ్డి, ఎ.వెంకట కృష్ణారెడ్డి, ఎ.శివశంకర్, ఆర్.తిరుమల్‌రెడ్డి, డి.చంద్రమోహన్‌రెడ్డి, కె.నాగార్జునరెడ్డి, ఎల్.చంద్రమోహన్‌రెడ్డి, ఎ.వెంకట దినేశ్వర్‌రెడ్డి, డి.దేవేంద్రారెడ్డి, బి.చంద్రమైసూరారెడ్డి, బి.భాస్కర్‌రెడ్డి, పి.ఓబుల్‌రెడ్డి, ఎస్.అమరేశ్వర్‌రెడ్డి, బీవీ రమణారెడ్డి, వై.చిన్న ఎరికల్‌రెడ్డి, ఎ.జనార్దన్‌రెడ్డి, డి.చలమారెడ్డి, జె.అశ్విన్‌కుమార్, ఎస్.షఫీవుల్లా, జి.గంగాధర్, వై.సూర్యనారాయణరెడ్డిలను నియమించారు.

వేంపల్లె..

ఉపాధ్యక్షులుగా ఎస్.మునీర్‌బాషా, రవిశంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కృష్ణయ్య, రాజ్‌కుమార్, దర్బార్‌వలీ, ఎం.శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శులుగా పి.గణేష్, నిసార్ బాషా, కె.రాజ, హబీబుల్లా, చంద్ర ఓబుల్‌రెడ్డి, సభ్యులుగా టి.సునీల్‌కుమార్, డి.శ్రీనివాసులు, షేక్ మహమ్మద్ రఫీ, ఎస్.మహబూబ్‌బాషా, ఆర్.గంగరాజు, యు.శ్రీనివాసులు, ఎం.సురేష్, టి.ఆదినారాయణ, చల్లా గంగన్న, మణిదీప్, ఇ.రత్నయ్య, డి.శ్రీనివాసులు, జి.బాబయ్య, పి.శ్రావణ్‌కుమార్, పి.దస్తగిరి, టి.మల్లికార్జున, రమేష్‌బాబు, ఎస్.ఉమర్‌బాషా, కేవీ రమణారెడ్డి, ఎస్.ఈశ్వర్, పి.శ్రీనివాసులు, పి.రాంప్రసాద్, ఆర్.శేఖర్‌రెడ్డి, ఎస్.చంద్రారెడ్డి, సి.విద్యాసాగర్, ఎస్.మధు, నరేష్, షేక్ అబ్దుల్లా, ఎస్.షామీర్‌బాషా, బి.ప్రశాంత్‌కుమార్, జె.మురళి, ఇ.కృష్ణయ్య, ఎస్.ఖదీర్, వి.సురేంద్ర, లోకేష్‌లను నియమించారు.

వేముల..

ఉపాధ్యక్షులుగా బి.శివశంకర్‌రెడ్డి, ఎస్.గంగాధర్, ప్రధాన కార్యదర్శులుగా కె.రవిశంకర్‌రెడ్డి, వై.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.మదార్‌షావలీ, వై.చలమారెడ్డి, కార్యదర్శులుగా ఎస్.వెంకట శివారెడ్డి, పి.రాఘవరెడ్డి, ప్రేమ్‌సాగర్, వై.విజయభాస్కర్‌రెడ్డి, ఓ.విష్ణువర్ధన్‌రెడ్డి, సభ్యులుగా బి.రామసుబ్బరాయుడు, బి.చిన్న మల్లారెడ్డి, ఓ.శ్రీరామిరెడ్డి, వై.చలపతి, ఎస్.రాధాకృష్ణ, ఎస్.ఆంజనేయులు, కె.నగేష్, పి.రాఘవరెడ్డి, కె.గంగాదర్, గౌస్‌పీరా, సి.మల్ రెడ్డి, పీవీబీ కొండారెడ్డి, బి.బ్రహ్మంరెడ్డి, ఆర్.వేమనారాయణరెడ్డి, జె.సాంబశివారెడ్డి, సి.రెడ్డెయ్య, సి.ఉత్తయ్య, టి.గంగిరెడ్డి, ఆర్.సహదేవరెడ్డి, ఎస్.చిన్నారెడ్డి, ఆర్‌కె జనార్దన్‌రెడ్డి, ఎస్.సుధాకర్‌రెడ్డి, ఆర్.రాజారెడ్డి, వి.నారాయణరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి ఈసీ మహేశ్వర్‌రెడ్డి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, డి.రమణారెడ్డి, కె.రామసుబ్బారెడ్డి, వై.లక్ష్మిరెడ్డి, సి.విజయభాస్కర్‌రెడ్డి, ఎ.శివారెడ్డి, ఎస్.వీర రాఘవరెడ్డి, బయన్న, ఎం.మనోహర్ యాదవ్‌లను నియమించారు.

పెద్దముడియం..

ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఎ.విజయభాస్కర్‌బాబు, ప్రధాన కార్యదర్శులుగా వి.పాపవీరారెడ్డి, సి.నాగచంద్రారెడ్డి, డి.రమణయ్య, కె.ప్రసాద్‌రెడ్డి, కార్యదర్శులుగా ఎస్.చౌడయ్య, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం.రామచంద్రారెడ్డి, పి.రాజేష్‌బాబు, ఎ.గోవిందరెడ్డి, సభ్యులుగా యు.బాష, ఎస్.చిన్న రామయ్య, ఎస్.రామయ్య, యు.సూర్యనారాయణ, కె.సంజన్న, డి.దస్తగిరి, కేసీ జానయ్య, ఎ.మహబూబ్ సుబాన్, బి.మహబూబ్‌బాషా, కె.ఉమాకాంత్‌రెడ్డి, టి.సంజీవరెడ్డి, ఎస్.చిన్నపరెడ్డి, ఎస్.మహేంద్రనాథ్‌రెడ్డి, ఎస్.కృష్ణుడు, పి.రామచంద్రారెడ్డి, కె.నారాయణరెడ్డి, పి.ప్రతాప్‌రెడ్డి, ఎం.జంగంరెడ్డి, డి.అంబుజోదర్‌రెడ్డి, ఎస్.రామసుబ్బయ్య, టి.పెద్ద బాబయ్య, డి.శివశంకర్‌రెడ్డి, యు.బాలిరెడ్డి. దారా దావీదు, సి.వెంకట సుధాకర్, కె.సుధాకర్, ఎస్.రమేష్, డి.ఓబులేశు, ఓ.నాగమునిరెడ్డి, కె.ఓబులేశు, ఎస్.చిన్న మిన్నెళ్ల, ఎస్.బాషా, టి.మహేష్, పి.శ్రీకాంత్‌రెడ్డి, జి.పవన్‌కుమార్‌లను నియమించారు.

భ్రూణ హత్యలకు పాల్పడితే జైలు శిక్ష

తొండూరు : ఎవరైనా భ్రూణ హత్యలకు పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ఆడ పిల్లల శాతం మంగపిల్లల శాతం కంటే తగ్గిపోతుండటం విచాకరమన్నారు. దంపతుల ఆలోచనలో మార్పు రావాలని, అమ్మాయి అని స్కానింగ్ ద్వారా తెలుసుకుని అక్రమ గర్భస్రావాలు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. సమాజంలో ఆడ, మగ పిల్లలు ఇద్దరు సమానమని, ఆడపిల్లలను చదివిస్తే మంచి ప్రయోజకులై మంచి పేరు తీసుకొస్తారన్నారు. అనంతరం బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ప్రాధాన్యత గురించి, గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఈఓ పీఆర్డీ సాయిప్రతాప్‌రెడ్డి, మహిళా పోలీసు ప్రవీణ, ఆరోగ్య కార్యకర్త శుభ్రూ, అంగన్‌వాడీ సిబ్బంది సుజాత, తేజ, రేవతి, గర్భిణులు పాల్గొన్నారు.

గంజాయి సీజ్.. యువకుడి అరెస్ట్



పోలీసుల అదుపులో యువకుడు

పులివెందుల : పట్టణంలోని స్థానిక కోతి సమాధి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం మల్లికార్జున అనే యువకుడిని అదుపులోకి తీసుకుని కేజీ ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో గంజాయితో పాటు పట్టుబడిన వ్యక్తిని మీడియా ఎదుట సమావేశపరిచారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ మాట్లాడుతూ చిన్నరంగాపురం గ్రామానికి చెందిన చట్లా మల్లికార్జున జల్సాలకు అలవాటు పడి పులివెందులలో కొంతమంది దగ్గర తక్కువ ధరలకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ రేటుగా అమ్ముకొని లాభం గడిస్తూ జీవిస్తున్నాడన్నారు. గంజాయి నియంత్రణకు తల్లిదండ్రులు, ప్రజలు సమాచారమిచ్చి సహకరించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ట



శ్రీ వీరభద్రస్వామి ఆలయం .

కొండాపురం : పెంజిఅనంతపురం సమీపం నీల మల్లేశ్వరస్వామి కోన దేవస్థానంలో నూతనంగా నిర్మించిన వీరభద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం ధ్వజ స్తంభ, విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వేదపండితులతో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోదండరామస్వామి కల్యాణానికి సర్వం సిద్ధం

పులివెందుల టౌన్ : పట్టణంలోని నగరిగుట్టలో అతి పురాతనమైన కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకుని స్వామివారి కల్యాణ వేడుకలకు సర్వం ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ నిర్వాహకులు, ఆలయ సిబ్బంది తెలిపారు. ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, ప్రత్యేక అలంకారం, తదితర పూజా కార్యక్రమాల అనంతరం వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు, సాయంత్రం గ్రామోత్సవం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్టించిన సీతారామ లక్ష్మణ విగ్రహాలు

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లెలో మూడు రోజులుగా జరుగుతున్న సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, మండల జెడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరమ్మ పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ విగ్ర ప్రతిష్ట కార్యక్రమాల్లో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి ప్రాంభించారు. చౌటపల్లె గ్రామానికి చెందిన మార్తల చంద్ర ఓబుల్‌రెడ్డి ఎద్దులు మొదటి స్థానం, మైదుకూరుకు చెందిన కుర్ర వెంకటేష్ యాదవ్ ఎద్దులు రెండవ స్థానం, కల్లూరుకు చెందిన శివకృష్ణయాదవ్ ఎద్దులు మూడవ స్థానం, రంగసాయిపల్లెకు చెందిన మార్తల వెంకటసుబ్మారెడ్డి ఎద్దులు నాలుగవ స్థానం, బాలుగారిపల్లెకు చెందిన ఇందిరెడ్డి రమణారెడ్డి ఎద్దులు ఐదవ స్థానం, నంద్యాల జిల్లా గుంపవరమనుదిన్నెకు చెందిన కుందూరు రాంబూపాల్‌రెడ్డి ఎద్దులు ఆరవ స్థానం సాధించాయి. మొదటి బహుమతి రూ.లక్ష, రెండ రూ.80వేలు, మూడు రూ.60వేలు అందజేశారు.

కేజీబీవీలో ప్రవేశాలకు ఉపాధ్యాయుల ప్రచారం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పాఠశాల సిబ్బంది

సింహాద్రిపురం : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులు చేరేందుకు ప్రజలకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ 2 ప్రభుదాస్ మాట్లాడుతూ 6వ, 11వ తరగతులలో చేరేందుకు, 7, 8, 9, 10, 12వ తరగతులలో మిగిలిన సీట్లను భర్తీ కోసం విద్యార్థినులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన పిల్లలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందినవారు అర్హులన్నారు. ప్రవేటు పాఠశాలల కాలేజీలకు దీటుగా అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ అరవింద్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

హార్టికల్చర్ అసిస్టెంట్‌కు మెమో

ముద్దనూరు : మండలంలోని కొత్తపల్లె హార్టికల్చర్ అసిస్టెంట్ పవన్‌కుమార్‌కు శుక్రవారం మెమో జారీ చేసినట్లు ఎంపీడీవో ముకుందరెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన సమయంలో అతను గత 4 రోజులనుంచి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. తక్షణమే సంజాయిషీ ఇవ్వవలసినదిగా ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

తాగునీటి సరఫరాపై సమీక్ష

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని తాగునీటి సరఫరాపై మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టామని అలాగే అక్రమ కులాయి కనెక్షన్‌లు క్రమబద్ధీకరణపై దృష్టి పెట్టామన్నారు. ప్రస్తుతం నీటి పన్నులు చాలా తక్కువగా వస్తున్నాయని ఆ నీటి సరఫరాకు కోట్లల్లో ఖర్చు అవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రకళ, కౌన్సిలర్లు ఎరికలరెడ్డి, భాస్కర్, ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యులు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన వారు హాజరు కాకపోవడం గమనార్హం.

భవనానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే, తదితరులు

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శుక్రవారం కడప రహదారిలోని స్థలాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. త్వరలోనే కార్యాలయ నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

వేంపల్లె : పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు సిబ్బందికి సూచించారు. ఐదు రోజులుగా గ్రామపంచాయతీ పరిధిలోని మదీనాపురంలో విద్యుత్ మోటార్ కాలిపోయి తాగునీటికి సమస్య ఏర్పడింది. వార్డు మెంబర్ షేక్ ఉమర్ సర్పంచ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఇందుకు సర్పంచ్ స్పందించి విద్యుత్ మోటార్‌కు మరమ్మతులు చేయించారు.

పరామర్శ

వేంపల్లె : విశాలాంధ్ర విలేకరి కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి పరామర్శించారు. రెండు రోజుల క్రితం పాములూరు గ్రామానికి విశాలాంధ్ర విలేకరి అమర్నాథ్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి పాములూరు గ్రామానికి వెళ్లి విలేకరి అమర్నాథ్‌రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఇరువురు అరెస్టు

ముద్దనూరు : కొర్రపాడులోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో 3 రోజుల క్రితం జరిగిన చోరీ యత్నం కేసులో శుక్రవారం ఇరువురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ మైనుద్దీన్ తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన మస్తాన్‌తో పాటు మరో బాలుడిని అరెస్టు చేసినట్లు, అరెస్టయిన మైనర్‌ను కడప జువైనెల్ హోంకు తరలించగా, మరో నిందితున్ని జమ్మలమడుగు కోర్టు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.

బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు



నిరసన తెలుపుతున్న ముస్లింలు

సింహాద్రిపురం : స్థానిక సున్నతుల్ జామీయ మసీదు, మదీనా మసీదు, మహమ్మదీయ మసీదు, జమియా మసీదు ఆవరణలలో శుక్రవారం ముస్లింలు వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు నల్ల రిబ్బన్లు కట్టుకుని వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జీ శ్రీనివాసరావు బృందం

చెన్నూరు(వల్లూరు) : మండలంలోని ఉప్పరపల్లి సమీపం గోపవరం నుంచి పొలాల్లోకి వెళ్లే దారిలో శుక్రవారం 175 బస్తాల అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ జీ శ్రీనివాసరావు తెలిపారు. తరలించడానికి సిద్ధంగా వున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఉప్పరపల్లెకు చెందిన బ్రహ్మయ్య చుట్టు పక్కల గ్రామాల నుండి బియ్యాన్ని అక్రమంగా సేకరించి రవాణా చేయుటకు సిద్ధంగా ఉంచిట్లు గుర్తించామని తెలిపారు. ఈ తనిఖీలలో 8,575 కిలోల బరువు ఉన్న 175 బస్తాల రేషన్ బియ్యాన్ని వాహనంతోపాటు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనముతో పాటు వాటి విలువ సుమారుగా రూ 6,94,450 వుంటుందన్నారు. వాటిని కడప సీఎస్‌డీటీ పీఎంవీ మనోజ్‌కు అప్పగించినట్లు తెలిపారు. బ్రహ్మయ్యతోపాటు వెంకటసుబ్బయ్య అనే వ్యక్తిపై చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో 6ఏతోపాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు శివన్న, కడప ఏవో బాలగంగాధరరెడ్డి, సీఎస్‌డీటీ మనోజ్, ఆర్‌ఐ కౌషిక్, సిబ్బంది పాల్గొన్నారు.

7 నుంచి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

సింహాద్రిపురం : స్థానిక వైఎస్ రాజారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 7వ తేదీనుంచి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ కె.స్వర్ణలత తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఇంగ్లీషు, తెలుగు మీడియంలలోనూ, ఎంబైపీసీ ఇంగ్లీషు మీడియం, హెచ్ఈసీ తెలుగు మీడియంలలో అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. సీబీఎస్ఈ సిలబస్‌లో విద్యా బోధన ఉంటుందన్నారు.

ఎంఆర్‌పీ ధరకే విక్రయించాలి



మాట్లాడుతున్న ఏడీఏ నరసింహారెడ్డి

కమలాపురం : యూరియా తదితర ఎరువులు ఎంఆర్‌పీ ధరకే విక్రయించాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దుకాణాదారులు చట్టంకు లోబడే వ్యాపారం చేయాలన్నారు. స్టాక్ రిజిష్టర్, బిల్ బుక్, స్టాక్ బోర్డు తప్పని సరిగా షాప్‌లో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే స్టాక్ రిజిష్టర్‌కు, ఎరువుల నిల్వలకు వ్యత్యాసం లేకుండా చూడాలన్నారు. పురుగు మందుల డీలర్లు ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన పురుగు మందులు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో ఏఓలు సరస్వతి, శ్యాంబాబు, కమలాపురం, వల్లూరు, వీఎన్‌పల్లె, ఎర్రగుంట్ల మండలాల ఎరువుల, పురుగు మందుల, విత్తనాల దుకాణాదారులు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నుముక, నరాలు, తిమ్మిర్లు, వంటి ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణురాలు డాక్టర్ డి.నిహారిక క్యాన్సర్‌పై అవగాహన, స్క్రీనింగ్ క్యాన్సర్ రోగులను క్రమం తప్పకుండా అనుసరించడం, ఇతర క్యాన్సర్ సంబంధిత సంప్రదింపులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఇసీ దినేష్‌రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

రేపు శ్రీరామ మందిరాల్లో భజన కార్యక్రమాలు

వేంపల్లె : శ్రీరామనవమి పండగ పురస్కరించుకుని ఆదివారం వేంపల్లె గ్రామంలో ఉన్న శ్రీరామ మందిరాల్లో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వృషభాచలేశ్వర భజన మండలి సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి ప్రతి రామ మందిరంలో ఒక గంట పాటు భజన కార్యక్రమం ఉంటుందని, భజన కార్యక్రమానికి కావాల్సిన అన్ని వసతులను భజన బృందం వారే ఏర్పాటు చేసుకుంటారన్నారు. రామ మందిరం నిర్వాహకులు భజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి పనుల్లో వేగంపెంచాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

ముద్దనూరు : ఉపాధి హామీ పథకం పనులలో వేగంపెంచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముకుందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కొత్తపల్లెలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలు వేసవిలో ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయన పంచాయతీ సర్పంచ్ అరుణమ్మ, ఉపాధి ఏపీవో గంగయ్యతో కలిసి సచివాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాల, తాగునీటి ట్యాంక్‌ను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.